క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ


ఎజాజ్‌అలీఖాన్

రామన్నపేట : రామన్నపేట మండల వ్యవసాయాధికారిగా ఎండీ ఎజాజ్‌అలీఖాన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. భూదాన్‌పోచంపల్లి ఏఓగా పనిచేసిన ఆయన రామన్నపేటకు బదిలీపై వచ్చారు. రామన్నపేట ఏఓ పద్మజ ఆలేరుకు బదిలీపై వెళ్లారు.

మోత్కూరు ఏఓగా కీర్తి..


వద్దెమాను కీర్తి

మోత్కూరు : మోత్కూరు మండల వ్యవసాయ అధికారిగా వద్దెమాను కీర్తి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన కల్యాణి స్వప్న హైదరాబాద్‌లోని రాజేందర్‌నగర్ వ్యవసాయ యూనివర్సిటీలోని భూసార పరీక్ష కేంద్రానికి బదిలీపై వెళ్లారు.

భూదాన్‌పోచంపల్లి ఏఓగా శైలజ


కత్తుల శైలజ

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి మండల వ్యవసాయాధికారిణిగా కత్తుల శైలజ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ల్యాబ్‌లో వ్యవసాయాధికారిణిగా పని చేస్తున్న ఈమె బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకు ఏఓగా పనిచేసిన ఏజాజ్ అలీఖాన్ రామన్నపేటకు బదిలీపై వెళ్లారు.

బొమ్మలరామారం ఏఓగా దుర్గేశ్వరి


దుర్గేశ్వరి

బొమ్మలరామారం : బొమ్మలరామారం మండల వ్యవసాయాధికారిగా దుర్గేశ్వరి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఏఓగా విధులు నిర్వహించిన పద్మ బీబీనగర్ మండలానికి బదిలీపై వెళ్లారు.

కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట రూరల్ : ఈ నెల 22 ,23వ తేదీల్లో మహబూబాద్ జిల్లాలో నిర్వహించనున్న రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాన్ని గురువారం మండలంలోని కాచారం గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, నరసింహులు, రాములు, మాతయ్య, యాదగిరి, ఐలయ్య, భిక్షపతి, నరేందర్, పోశయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ ఈఈకి సన్మానం


సురేందర్‌రావును సన్మానిస్తున్న నాయకులు

రామన్నపేట : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా ఉత్తమ ఇంజనీర్‌గా కలెక్టర్ నారాయణరెడ్డి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఇరిగేషన్ ఈఈ బి.సురేందర్‌రావును మంగళవారం మండల కేంద్రంలో వివిధ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు నకిరేకంటి మొగులయ్య, బందెల రాములు, గోదాసు పృథ్వీరాజ్, బొడ్డు శంకరయ్య, దావనూరి వెంకటేశం, వనం అంజయ్య, చిన్నపాక స్వామి, రామస్వామి, గోదాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌ఐ శ్రీనివాస్‌కు..

చౌటుప్పల్ : పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్న కాట్రగడ్డ శ్రీనివాస్ ఇండియన్ పోలీస్ మెడల్ సాధించడం పట్ల మంగళవారం పట్టణానికి చెందిన పలువురు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు కాంశెట్టి భాస్కర్, నాయకులు ఎం.సత్యనారాయణ, కాసోజు గోవర్దన్ చారి, పస్తం గంగరాములు, చెరుకు సత్యనారాయణ, కాసోజు లింగాచారి, వీరమళ్ల యాదయ్య, సోమేష్, చింతల సాయిలు, కాసోజు మధు, యోగేష్, యూసుఫ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి రాంచంద్రా రెడ్డి సస్పెన్షన్

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శివారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రైతు విభాగం మండల అధ్యక్షుడు వారాల రాంచంద్రారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాంచంద్రారెడ్డి కొద్ది రోజులుగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.

అడుగడుగునా గుంతలే..!

- గుంతమయంగా మారిన దాతర్‌పల్లి-యాదగిరిగుట్ట రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- మరమ్మతులు చేయాలని వేడుకోలు


కంకర తేలి గుంతలమయంగా మారిన దాతర్‌పల్లి - యాదగిరిగుట్ట రోడ్డు


ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా తయారవడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని దాతర్‌పల్లి గ్రామం నుంచి యాదగిరిగుట్ట పట్టణానికి వెళ్లే బీటీరోడ్డు కంకరతేలి గోతులమయంగా మారింది. దాతర్‌పల్లి నుంచి యాదగిరిగుట్టకు వెళ్లే ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ మార్గంలో దాతర్‌పల్లి గ్రామంతో పాటుగా లప్పానాయక్ తండా, రాళ్లజనగాం, జంగపల్లి, మైలార్‌గడ్డ తండా, గొల్లగుడిసెల గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం యాదగిరిగుట్టకు ఈ రోడ్డు గుండానే రాకపోకలు సాగిస్తుంటారు. అయితే రోడ్డు గుంతలమయంగా మారడం కంకర తేలడంతో ప్రయాణికులు ఇబ్బంఉదుల పడుతున్నారు. చిన్నపాటి వర్షం వచ్చినా మోకాలి లోతు గోతుల్లో వర్షపు నీరు నిలిచి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రాత్రి సమయాల్లో, వర్షాలు పడినప్పుడు ఈ రోడ్డు వెంట ప్రయాణించాలంటేనే ప్రయాణికులు జంకుతున్నారు.

ప్రమాద సూచిక బోర్డులు కరువు

ఈ రోడ్డు మార్గంలో ఉన్న మూల మలుపు వద్ద కనీసం ప్రమాద సూచిక బోర్డులు లేవు.దీనికి తోడు రోడ్డంతా కంపచెట్లతో మూసుకుపోవడంతో మూలమలుపు నుంచి వచ్చే వాహనాలు కన్పించక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టడంతో పాటు మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



గుంతలమయంగా మారిన దాతర్‌పల్లి–యాదగిరిగుట్ట రోడ్డుపై ప్రయాణించడానికి ఇబ్బందులు పడుతున్నాం. రాత్రివేళల్లో రోడ్డుపై గుంతలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నాం. కంకరతేలి అధ్వానంగా తయారైన ఈ రోడ్డును ఎవరూ పట్టించుకోవడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకుని ఈ రోడ్డు మరమ్మతులు చేయాలని కోరుతున్నాం.

– తోర్పునూరి సతీష్, దాతర్‌పల్లి

మరమ్మతులు చేయించాలి



దాతర్‌పల్లి–యాదగిరిగుట్ట బీటీ రోడ్డు పూర్తిగా అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటే భయంగా ఉంది. మరమ్మత్తులు చేపట్టాలని పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి బీటీరోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాం.

– కోమరాజు భిక్షపతి, దాతర్‌పల్లి

రైతులందరికీ రుణ విముక్తి కల్పించాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చౌటుప్పల్ : రైతులందరికీ రుణ విముక్తి కల్పించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులందరికీ రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా రుణం తీసుకున్న రైతులందరికీ మాఫీ చేసి సీఎం రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ జరగకపోవడంతో రైతులు వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు గంగదేవి సైదులు, బండారు నర్సింహ, చీరిక సంజీవరెడ్డి, ఎండీ.పాష, చీరిక అలివేలు, జక్కిడి రాంరెడ్డి, గోపాల్‌రెడ్డి, మాసిరెడ్డి, లక్ష్మమ్మ, పెంటారెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న క్రిష్టాఫర్

వలిగొండ : తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి ఉద్యమకారుల ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిష్టాఫర్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 1న భువనగిరిలో ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న చైతన్య యాత్రను విజయవంతం చేయాలన్నారు. ఈ యాత్రకు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు డాక్టర్ చామ శ్రీనివాస్ పాల్గొంటున్నారని తెలిపారు. ప్రతి ఉద్యమకారుడు ఈ యాత్రలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కదిలేని స్వామి, అంజయ్య, గంధమల్ల మల్లమ్మ, మంటి రమేష్. శీలం స్వామి,మల్లం వెంకటేశం ,గట్టు సుధాకర్ ,నోముల శంకర్, ధారావత్ చంద్ర భాను,బొడ్డుపల్లి లింగయ్య, ఇమామ్ ,శ్రీనివాస్, గంగ దారి సత్తయ్య, శిల్పంగి గణేష్, మంటి లింగయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షం.. పొంగిన వాగులు


యాదగిరిగుట్ట : పోశమ్మ ఆలయ సమీపంలో నిలిచిన వర్షపు నీరు

భువనగిరి : భువనగిరి పట్టణంలో మంగళవారం ఉదయం భారీ వర్షం కురిసింది. సుమారు రెండు గంటలపాటు కురిసిన వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయంగా మారాయి. డ్రైనేజీలు పొంగిపొర్లాయి. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వరద నీటితో నిండిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షం పడుతుండడంతో పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు సెలవు ప్రకటించాయి.

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం ఉదయం భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని రోడ్లన్నీ జలమయంగా మారాయి. యాదగిరిపల్లి ఎస్సీ కాలనీ నుంచి యాదగిరిపల్లి గ్రామానికి వెళ్లే దారిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వెనుక భాగంలో వర్షం నీరు చేరడంతో అక్కడున్న పోశమ్మ ఆలయం, పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయి. యాదాద్రి కొండపై భారీగా వర్షం పడడంతో భక్తులు మండపాల కింద, ఉత్తర మాఢ వీధిలో షెడ్డు కింద భక్తులు తలదాచుకున్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

వలిగొండ : భారీ వర్షాల కారణంగా జిల్లాలో మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. మండలంలోని సంగెం వద్ద భీమలింగం కత్వ దగ్గర ఉన్న లోలెవల్ వంతెన పైనుంచి వరద ప్రవహిస్తుండడంతో మంగళవారం ఈ మార్గంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సంగెం- బొల్లేపల్లి గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రమాదాలను నివారణకు పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. ప్రయాణికులు, వాహనాదారులు వెళ్లకుండా భారీకేడ్లు ఏర్పాటు చేసినట్లు ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

బొమ్మలరామారం : సోమవారం రాత్రి కురిసిన వర్షానికి మండలంలోని పలు చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. మండలంలోని షామీర్‌పేట్ వాగుపై ఉన్న మునీరాబాద్ చెక్‌డ్యామ్ నిండింది. మర్యాల గ్రామంలోని ఈదుల్ల చెరువు నిండుకుండను తలపిస్తోంది.


బొమ్మలరామారం : జలకళ సంతరించుకున్న మర్యాల ఈదుల్ల చెరువు


వలిగొండ: సంగెం-బొల్లెపల్లి గ్రామాల మధ్య లో లెవల్ వంతెనపై ప్రవహిస్తున్న వరద

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన 2013-14బ్యాచ్ పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

గుంతల రోడ్డుకు మరమ్మతులు


కప్రాయిపల్లి -జూలూరు రోడ్డుపై మట్టి పోయించి చదును చేయిస్తున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

భూదాన్‌పోచంపల్లి : గుంతలమయంగా మారిన మండలంలోని కప్రాయిపల్లి–జూలూరు రోడ్డుపై ఈ నెల 13న సాక్షి దినపత్రికలో 'అధ్వానంగా గ్రామీణ రోడ్లు' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం కప్రాయిపల్లి–జూలూరు రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. ఫీల్డ్ అసిస్టెంట్ రమేశ్ ఆధ్వర్యంలో రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో మట్టి పోయించి చదును చేయించారు. సమస్య సమస్య పరిష్కారానికి కృషి చేసిన 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.

ఇబ్బందులు కలిగించొద్దని వినతి

సంస్థాన్ నారాయణపురం: రాచకొండలోని భూములపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు రైతులకు ఇబ్బందులు కలిగించొద్దని కోరుతూ కాంగ్రెస్ నాయకుడు జక్కలి ఐలయ్య మంగళవారం అటవీ శాఖ జిల్లా అధికారి పద్మజకు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా లచ్చమాగూడెంలో 33కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పూర్తి చేయాలని కోరుతూ ఎస్ఈ శ్రీనాథ్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సాగర్, విక్రమ్, మాధవ్, నర్సింహ తదితరులు ఉన్నారు.

కృష్ణాష్టమి వేడుకలను అధికారికంగా నిర్వహించాలి

చౌటుప్పల్ : శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని యాదవ సంఘం మండల అధ్యక్షుడు చినుకని మల్లేష్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పట్టణంలోని శ్రీమల్లికార్జునస్వామి దేవాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో చిలుకల శ్రీనివాస్, ఆవుల ఏసుదాసు, గంగనబోయిన వెంకటేష్, నల్ల గణేష్, నల్ల పర్వతాలు, లింగస్వామి, రాములు, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలని వినతి

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని ఎల్లమ్మ గుడి సమీపంలో ఉన్న చిరు వ్యాపారులు దుకాణాల షెడ్లు కూల్చిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, సోమన సవిత,పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, బాల్ సత్తి, అంజమ్మ, సుగుణమ్మ, మరికొండ సత్యమ్మ, గౌరమ్మ, చిన్నగారి పెద్ద లక్ష్మమ్మ, చిన్న లక్ష్మమ్మ, తాడూరు ఎట్టమ్మ, దొమ్మటి విజయ, నాగమణి, లింగమ్మ, అంజయ్య, బండిరాల వెంకటేశం పాల్గొన్నారు


వినతి పత్రం అందజేస్తున్న బాధితులు

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి


భువనగిరిటౌన్: రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ మహిళా నాయకులు


యాదగిరిగుట్ట : రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


భూదాన్‌పోచంపల్లి : కేక్‌కట్ చేస్తున్న యూత్‌కాంగ్రెస్ నాయకులు


ఆలేరురూరల్ : రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ , మహిళా కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ పావని, జిల్లా సెక్రెటరీ లక్ష్మి, నీరజ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వరూప, రజిత, మాజీ కౌన్సిలర్ మంజుల, అచ్చాలు, టౌన్ ప్రెసిడెంట్ స్వాతి, లహరి, పద్మ, ఉపేంద్ర, సంధ్య, జయమ్మ, లక్ష్మి, విమల, సత్తమ్మ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బందారపు భిక్షపతి, గుండ్లపల్లి భరత్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎ ఎజాజ్, కౌన్సిలర్ చింతలపని సునీతశ్రీనివాస్‌రెడ్డి, అశోక్, ఎగ్గి శ్రీశైలం, నీలపద్మ, తుంగ కుమార్, వెంకటస్వామి, బీజిని భాస్కర్, దీప, సత్యం, ఉప్పలయ్య, సతీష్, సంతోష్, అనీల్, విక్రం, అజయ్, మల్లేష్, మహేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : దివంగత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్‌గాంధీ 80వ జయంతిని మంగళవారం పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారకట్రస్టు భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి ఎంఏ.ఖయ్యూం, ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్ల నర్సింహ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుర్వి నర్సింహగౌడ్, నాయకులు బోయ రామచంద్రం, సాతిరి రమేష్, రఫీ, బొడిగె బాలకృష్ణ, చెరుకు లింగస్వామి, ఏసుదాసు, ఊదరి యాదయ్య, బుచ్చిరాములు, పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో మంగళవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సీత సుధాకర్, ప్రధాన కార్యదర్శి జినుకల జయసూర్య, ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు కుక్క అరుణ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి వెంకటేష్, కార్యదర్శి కుక్క కుమార్, వంగూరి పాండు, సుధాకర్ రెడ్డి, చెన్నబత్తిని యాదగిరి, గుండు నవీన్‌కుమార్, చేరాల సుధీర్, రుద్ర చందు, గంగదేవి మహేశ్, కర్నాటి గణేశ్, కస్తూరి భాస్కర్, శెట్టి మణి, పెంట నవీన్, భాను, వంశీ, సీత భాను పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి దశరథ గుప్తా, ఎండీ.సిరాజోద్దీన్, అన్నెపర్తి యాదగిరి, పి.వెంకన్న, దేవనబోయిన అయిలయ్య, కొడపర్తి భాస్కర్, అయిలయ్య, ప్రశాంత్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : రామన్నపేట, వెల్లంకి గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా మాజీ డైరెక్టర్ జినుకల ప్రభాకర్, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి నాయకులు ఎండీ జమీరొద్దీన్, అయిటిపాముల పెద్దులు, పున్న నారసింహ, గోదాసు పృథ్వీరాజ్, తాటిపాముల శేఖర్ గౌడ్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, పోచబోయిన పరమేశ, దొమ్మాటి లింగారెడ్డి, జెల్ల వెంకటేశం, ఎండీ అక్రం, సాల్వేరు లింగం, శివ, మిర్యాల నరేష్, రుద్ర వెంకటేశం, సాగర్ల సైదులు, కరెకంటి నరేష్, గంజి చక్రపాణి, గంజి నర్సింహ, రావీటి రమేష్, కరెకంటి వెంకటేశం, ప్రవీన్, చెరుపల్లి శేఖర్, పర్నె వెంకట్‌రెడ్డి , సుధాకర్ పాల్గొన్నారు.

వలిగొండ : స్వర్గీయ మాజీ ప్రధాని రాహుల్‌గాంధీ జయంతిని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా గల రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. దేశ ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగజీవి రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, తుమ్మల యుగేంధర్‌రెడ్డి, పబ్బు ఉపేందర్‌బోస్, కంకల కిష్టయ్య, సురేందర్, బత్తిని సహదేవ్, లింగస్వామి, చిలుగురి సత్తిరెడ్డి, దయ్యాల శ్రీశైలం, కుందారపు కొమరయ్య, మామిడి నరేందర్‌రెడ్డి, రాములు, నారాయణ, జంగరెడ్డి, నగేష్, వరుణ్, ప్రవీణ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


రామన్నపేట : రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు


వలిగొండలో..

ఉపాధ్యాయులకు శిక్షణ


శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులు

మోత్కూరు : అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం), గుండాల, మోత్కూరు మండలాల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హరివిల్లు జాయ్‌ఫుల్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ టి.గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల శిక్షణ రద్దు చేయాలి


పాఠశాలల సమయాల్లో ఉపాధ్యాయులకు నాస్, హరివిల్లు శిక్షణ నిర్వహించొద్దని పలువురు ఉపాధ్యాయులు కోరారు. మంగళవార స్థానికంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో శిక్షణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కొన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఒక్కో టీచర్‌తో నడుస్తున్నాయని దీంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. కార్యక్రమంలో ఆర్.రవీందర్ రెడ్డి, కట్ట రమేష్, జంపాల రాజు, డి.ఉమాదేవి, కె.రవీందర్, ఎల్లయ్య, కరుణాకర్, ప్రమీల, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గ్రామానికి చెందిన బూస ఝాన్సీకి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును మంగళవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ షబ్బీర్, గుత్త శేఖర్ రెడ్డి, వెల్లంకి చెంద్రయ్య, సతీష్‌కుమార్, యాదయ్య, శంకర్‌రెడ్డి, రాజు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు..

వలిగొండ : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన చిప్పలపెల్లి నర్సమ్మ ఇటీవల మృతి చెందింది. ఆమె బీ ఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున వారికి పార్టీ బీమా నుంచి మంజూరైన రూ.2లక్షల చెక్కును మంగళవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ల శ్రీనివాస్, వల్లమాల కృష్ణ, ఎండీ సలీం, కొంపెల్లి సత్తయ్య, బర్ల నాగార్జున, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


వలిగొండ : బీమా చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

మహిళ కడుపు నుంచి 4కిలోల కణితి తొలగింపు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ప్రశాంత్ నర్సింగ్ హోమ్ వైద్యులు ఓ మహిళా కడుపు లో ఉన్న నాలుగు కిలోల కణితిని ఆపరేషన్ చేసి తొలగించారు. వివరాల ప్రకారం.. భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జిబ్లక్‌పల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ నాలుగు నెలల నుంచి కడుపునొప్పితో బాధపడుతుంది. కాగా ఈ నెల 17న చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ప్రశాంత్ నర్సింగ్ హోమ్‌లో వైద్య పరీక్షలు చేయించుకుంది. దీంతో నర్సింగ్ హోమ్ స్త్రీల వైద్య నిపుణుడు డాక్టర్ కె.రాజగోపాల్ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి కడుపులో కణితి ఉన్నట్టు నిర్ధారించారు. కాగా సోమవారం రాత్రి మహిళకు ఆపరేషన్ చేసి నాలుగు కిలోల బరువు కలిగిన కణితిని తొలగించినట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

బొమ్మలరామారం : విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నల్ల బాలమణికి చెందిన పాడిగేదె యావపూర్ గ్రామ సమీపంలోని మొరం బావి సమీపంలో మేత మేపుతుండగా సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ లక్ష రూపాయలు ఉంటుందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత మహిళా రైతు కోరింది.